


# నవభూమి

## జిల్లా అనుబంధం

18 మే,2025 ఆదివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# విద్యతోనే సమాజంలో అసమానతలకు దూరం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి
- పోటీ వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి
- శ్రీ మిత్ర, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, ల్యాప్‌టాప్‌లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

2



**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 17:** చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.

మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న



అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యం సాధించే వరకు శ్రమ కొనసాగించాలని, చివరి మెట్టు ఎక్కే వరకు దేవుని దర్శనం కాని విధంగా ఓపికగా శ్రమిస్తేనే మంచి సక్సెస్ దొరుకుతుందని అన్నారు. ఆశించిన ఫలితం రాని సమయంలో నిరుత్సాహ పడకుండా మరింత మెరుగ్గా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందిస్తూ, పదవ తరగతి ఫలితాల్లో వచ్చిన ఫలితాలతో సంతృప్తి పడకుండా జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, అప్పటి వరకు నిరంతరాయంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

దేశంలో సంస్కరణలు వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య, వైద్య రంగాల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ప్రస్తుతం విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలు శ్రద్ధ వహించాలని, అవి ఉచిత పాఠశాలలు అనే ఆలోచన తీసివేయాలని, ప్రజలు చెల్లించిన పన్నులతోనే ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు తీసుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో ఎలాగైతే ప్రశ్నిస్తామో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తల్లిదండ్రులు ప్రశ్నించాలని కలెక్టర్ కోరారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు.




ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల జరిగే పేరెంట్ టీచర్స్ సమావేశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని, పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గమనించి, దానిని క్రమ పద్ధతిలో మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటిలో కూడా పిల్లలు తప్పనిసరిగా కొంత సమయం చదివేలా చూడాలని అన్నారు. ప్రజల కోరికలోమార్పు వస్తే ఆటోమేటిక్ గా ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. మంచి పాఠశాలలు, మంచి ఆస్పత్రులు కావాలని, ఓటు హక్కు వినియోగ సమయంలో ఈ డిమాండ్లను ప్రజాప్రతినిధుల ముందు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అమ్మాయిలకు చదువుకునే అవకాశం లభించలేదని, నేడు విద్యార్థులకు విద్య అవకాశాలు సులభంగా లభిస్తున్నాయని వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం
- గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం
- గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం మే 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్, జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తో కలసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్తగూడెం నుండి కౌటల, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం. సుందిళ్ల, కాళేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లాలో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని



రైతులు,రైతు కూలీలు, కార్మికులు, ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారధ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచ వ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు

## అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి



**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 17:** పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏ సంస్థలు, కార్యకర్తలు, ఇతరులు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వాహనాలను స్వయంగా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఇప్పటికే ఏడు చెక్ పోస్టుల ద్వారా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారివాహనాలు సీజ్ చేస్తారని పెర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం, నవభూమి, మే 17:** జమలా పురంగ్రామంలోని శ్రీవెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆల యానికి వచ్చిన భక్తులకుమధిరమండలం దెందుకూరుగ్రామానికిచెందినగంజికృష్ణబివరలక్ష్మి దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వ ర్యంలో ప్రతిశనివారందాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణ రెడ్డి తెలిపారు. అన్నదానం చేయదల చినభక్తులు సేవా సమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్య క్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, గిరిజ లక్ష్మి, సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీఈవో అల్లూరి విష్ణుమూర్తి,కాకు మాను లీలాకృష్ణ, సోప్పవరపు శ్రీనివాస రావు, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా రామిల్ల శ్రీనివాస్

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ 259/19 నూతన అధ్యక్షులుగా రామిళ్ళ శ్రీనివాస్ ను ఎన్నుకున్నారని శనివారం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.క్లబ్ లో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల వల్ల గతం లోని అధ్యక్షుడిని తొలగించిన విషయం దృష్ట్యా నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్ ప్రచార కార్యదర్శి రామిడి సాయిసృజన్, సంయుక్త కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఫాం హౌస్‌లో పడుకుని విమర్శలా!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అభివృద్ధిలో తెలంగాణకి సాటి ఎవ్వరు లేరు
- అభివృద్ధిలో దూసుకుపోతోన్న తెలంగాణ




**కొత్తగూడెం మే 17 నవభూమి ప్రతినిధి:** అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం రైసింగ్ లో ఉందని, మన రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం కొత్తగూడెం కలెక్టరేట్లో లో పలు విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగిస్తే అప్పుల పాలు చేశారన్నారు. పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధాన చెబుతామన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నామని, గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నామని భట్టి వెల్లడించారు.

ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశామని, ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ కెసిఆర్ తెచ్చింది లేదు, ఇచ్చింది లేదన్నారు. ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తామని, కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోందని గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తాం రాష్ట్రంలో సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్తు, హెల్త్, హౌసింగ్ వంటి పరిశ్రమలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతోందన్నారు. పదేళ్లు ప్రజల సొమ్ము దుబారా చేసి ఇంట్లో పడుకున్న వారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అలాగే కృష్ణ పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చేలా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురువంటి పంటలు సాగు చేయిస్తామన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నాం గిరిజనులపై ఒక్క రూపాయి భారం పడకుండా 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 2023 -24లో రాష్ట్రంలో 15వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదు అన్నారు. థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందుబాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ను వినియోగంలోకి తీసుకురానున్నట్టు అన్నట్టు తెలిపారు. 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చింది కాంగ్రెస్ ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే.. కెసిఆర్ పరిపాలనలో ఆయన తెచ్చింది లేదు ఇచ్చింది లేదు అన్నారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రాజెక్టు కాలువలకు కావలసిన భూసేకరణ చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి కాలువలు నిర్మించకపోవడంతో ఉపయోగ ఉండదని, బ్యారేజీలు, రిజర్వాయర్లు కట్టి వదిలేస్తే సముద్రం లో నీళ్లు ఉన్నట్టే కానీ ఉపయోగం ఉండదు అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం నుంచి కూడా ఒక ఎకరం సాగునీరు అందలేదు అన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత అక్రమంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది అన్నారు. కేంద్ర నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా కలిసి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతారని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు అధికారులను కలుస్తారని వివరించారు. మన రాష్ట్ర ఎంపీలకు కావలసిన పూర్తి సమాచారం అందించాం, వారు చక్కగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సమగ్ర ప్రణాళికలతో ముందుకు పోతుంది అన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డుకు ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్య ఫార్మా, అగ్రికల్చర్, హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి సి పోర్టు లేదు రోడ్డు మార్గం ద్వారానే రవాణా జరుగుతుంది. రాష్ట్రంలో గోదావరి నదిపై రవాణాకు ఉన్న అవకాశాలనుపై అధ్యయనం చేయిస్తామని, అవకాశం ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ సృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు. ముందుగా నావిగేషన్ పై సమగ్ర అధ్యయనం జరిగేలా చూస్తానని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, మొదటి దశలోనే 104 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించాం అన్నారు. ఒక్కో పాఠశాలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుంది అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నదులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. అన్ని రకాల సంస్కృతీ, చైతన్యం ఉన్న జిల్లా అని కితాబిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, సింగరేణి సీఎండి ఎన్. బలరాం, ఎస్పీ రోహిత్ రాజు ఎన్ పీ డి సి ఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఐటిడిఏ పీవో రాహుల్, కార్పొరేషన్ చైర్మన్లు పొదెం వీరయ్య, రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో అసమానతలకు దూరం

**(1వ పేజీ తరువాయి)** మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని ఉచిత సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి సేవా సహాయాలు చేస్తూ విద్యార్థులకు విమాన ప్రయాణంతో ఢిల్లీకి 3 రోజుల విద్యా యాత్ర పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్థలాలను సందర్శించే విధంగా మరిచిపోలేని అనుభూతి కల్పిస్తున్న శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్దులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్ధలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమార్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు

## వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, నవభూమి, మే17 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు స్వామివారు, అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతా లతో సర్వాంగ అభిషేకం నిర్వహించారు. స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణం లో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిత్యకల్యాణ మును అంగరంగవైభవంగా నిర్వహించా రు.భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళ భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికి నివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చినభక్తులకు అన్నప్రసాద వితరణచేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పలశ్రీరామచంద్ర మూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, సూపర్నెంటెడ్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, వేద పండితులు విజయకృష్ణ, సాయి అభిలాష్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ,ఎం వెంకట రమణ, మురళీమోహన్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో జాబ్ మేళాను జయప్రదం చేయండి

**జూలూరుపాడు, మే 17 (నవభూమి ప్రతినిధి)-** మండల కేంద్రంలో ఐటీసీ మరియు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ బుధవారం జాబ్ మేళా జరగనుందని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించు కావాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా లో 8 ,9 ,10 తరగతి వరకు చదువుకున్న వారితో పాటు ఇంటర్,ఐటిఐ,డిగ్రీ, డిప్లమా చదువుకున్నటువంటి అన్ని కులాల వారు అర్హులు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఎలక్ట్రీషన్,సోలార్,బ్యూటిషన్,నర్సింగ్,హోటల్ మేనేజ్మెంట్,మెకానికల్,డేటా ఎంట్రీ ఆపరేటర్ మొదలగు రంగాలలో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చిన అనంతరం ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు.శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్,భోజన వసతి కలదని తెలిపారు. శిక్షణ సమయంలో స్టడీ మెటీరియల్, షూస్,బ్యాగ్స్ ఇవ్వనున్నారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హత ధృవ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 21వ తారీఖున 10 గంటలకు హాజరు కాగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు తాళ్లూరి రవి,ఐ టి సి ప్రథమ్ సంస్థ కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు పాల్గొన్నారు

## డెంగ్యూపై అవగాహన ర్యాలీ




**ఎర్రుపాలెం, నవభూమి, మే 17 :** జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం పురస్క రించుకొని శనివారం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై వైద్యసిబ్బందిక ి ప్రత్యేక అవగా హన సమావేశం అనంతరం ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రశాంత్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నిర్మూలన ధ్యేయంగా వైద్య సిబ్బం

# చిన్నరాయిగూడెం సమ్మక్క సారక్క ఇసుక సొసైటీ ఎన్నిక







**మణుగూరు మే 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిన్నరాయిగూడెం గ్రామంలో డిసిఓ కార్యాలయం నుండి డి.రాజు అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఎ ఎస్ ఆర్ హనుమాన్ సీనియర్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సొసైటీ సభ్యుల మధ్య అడ్ హాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో 154 మంది సొసైటీ సభ్యుల నుండి సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ బైలా ప్రకారం ముగ్గురు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడాలి. కానీ రెండు వర్గాల నుండి నలుగురు పోటీకి రావడంతో ఎన్నిక అనివార్యమైంది. ముగ్గురు సభ్యులకి 109 మంది ఏకగ్రీవంగా, ఒక సభ్యురాలికి ఏ విధమైన మద్దతు లభించకపోవడంతో సొసైటీ సభ్యులు ప్రతిపాదించిన ఆ ముగ్గురిని అధికారులు ఏకగ్రీవంగా అడ్ హాక్ కమిటీ సభ్యులుగా సొసైటీ సభ్యుల మధ్యలో సంతకాల సేకరణతో తీర్మానించారు. పూర్తిగా పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నిక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మనీషా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏదైనా విషయంపై రిపోర్టు కోరుతూ కొంతమంది అధికారులతో ఏర్పాటు చేసే ప్యానెల్నే అడ్ హాక్ కమిటీ అంటారు. ఏదైనా అంశంపై తుది రిపోర్టు సమర్పించడంతో అడ్ హాక్ కమిటీ పని పూర్తవుతుంది. అంటే తాత్కాలిక కమిటీ అని అర్థం చేసుకోవాలి. ఈ కమిటీ సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ బైలా ప్రకారం నెల రోజులు ఉంటుంది. ఈ నెల రోజుల్లోపు ఈ ముగ్గురు సభ్యులు ఎలక్షన్ పెట్టి పూర్తి సొసైటీ సభ్యులను ఎన్నుకుంటారని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడే ప్రగతికి నిర్దేశకుడు

### ■ కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్



**కొత్తగూడెం మే 17 నవభూమి జిల్లా బ్యూరో:** ఉపాధ్యాయుడు ఎల్లవేళలా నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు నూతన బోధన మెళకువలను అభివృద్ధి పరచుకుంటూ వాటి సహాయంతో విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉండే అంతర్గత నైపుణ్యాలను మరియు సామర్థ్యాలను గుర్తిస్తూ, వెలికితీస్తూ వారిని ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించే అరుదైన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే, కావున అందుకు కృషి చేయాలని కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ కోరారు. పాత కొత్తగూడెం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో నిర్వహించబడుతున్న ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని పలు విద్యా విషయాలను, నూతన విద్యా పోకడలను గూర్చి వివరించారు. విద్యారంగంలో ప్రాథమిక విద్య పునాది వంటిదని ఆ స్థాయిలోనే విద్యా పునాదులు సక్రమంగా ఉంటే ఆపై ఎంతటి స్థాయిలనైన సులభంగా విద్యార్థులు అధిగమిస్తారన్నారు. విద్యాబుద్ధులు నేర్పుతూ శ్రేయోభిలాషిగా ఉండే ఉపాధ్యాయులను విద్యార్థులు తమ జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. అందుకే అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి శ్రేష్టమైనదని అన్నారు. ప్రభుత్వం అనేక విద్యా నూతన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, ఇది మంచి పరిణామమన్నారు. అదే రీతుల్లో చిత్తశుద్ధితో కృషి చేస్తే అద్భుత ఫలితాలను సాధించవచ్చున్నారు. ఈనెల 20 నుండి 24 వరకు నిర్వహించే మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను సమర్ధవంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ శిబిరంలో జిల్లా స్థాయి, మండల స్థాయి రిసోర్సపర్సన్లు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నది ఎవరు?

### ■ భూములు ఉన్నవారికి, ఇల్లు ఉన్నవారికి ఇస్తున్నారంటూ పేదింటి కుటుంబాలు ఆవేదన





**అన్నపురెడ్డిపల్లి మే17 నవభూమి:** మండల వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసిన, ఏ పంచాయతీలో చూసిన మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అన్నపురెడ్డిపల్లి మండలంలో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులు చివరకు రోడ్డుపై అధికారులను నిలదీసే పరిస్థితి అతి దగ్గరలోకి వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపికలో అవకతవకలు జరిగాయని, అర్హులైన పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన ప్రభుత్వమే అనర్హులకు కట్టబెడుతుందని అన్నపురెడ్డిపల్లి మండలంలోని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి ఇస్తున్నారు. జనవరి 26 నుండి ఇంతవరకు ఒక్క గ్రామంలోనే ఇల్లు ఇవ్వడం గమనార్హం. ఇందిరమ్మ ఇల్లులు ఎవరికి ఇస్తున్నారు? ఎందుకు ఇస్తున్నారు అన్న ప్రశ్నలు మండలంలో బహిరంగంగానే చర్చనీయాంశంగా మారుతున్నాయి. విచారణ చేయాల్సిన అధికారులె చేతులు ఎత్తేస్తూ, అధికార ప్రజా ప్రతినిధుల పేర్లు చెబుతూ కాలం దాటేస్తున్నారని మండలంలోని కొందరు చెవులు కోరుక్కుంటూన్నారు. కొందరికైతే భూములు ఉన్న అధికార పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని చర్చలు కూడా బహిరంగంగానే వినిపిస్తున్నాయి. కూలి పని చేసే పేదవాడు కాంగ్రెస్ ప్రభుత్వంతో నైనా బ్రతుకులు మారతాయి అన్న పేదవాడు మరింత అంధకారం లోకి వెళ్లిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో పేదవానికి కటిక మోసమే జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినా తీరు మార్చుకొని ప్రభుత్వానికి తగిన గుణపాఠం త్వరలోనే చెబుతామంటూ పలుచోట్ల చర్చలు జరుగుతున్నాయి. పేదవాడు ఆర్టిసి బస్సులో కొట్లాట కోసమా, ఇల్లు రాలేదన్న ఆవేదన చెందటం కొరక, అన్న మాదిరిగా ప్రభుత్వం తీరు కనిపిస్తుందని మండలంలో పెద్ద చర్చనీయాంశంగానే మారిందంటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు.

# నాటక రంగానికి మిత్రుడు వ్యవసాయ రంగానికి ఆప్తుడు

- జూలురుపాడుతో సురభి(ఇంజన్)సుబ్బారావుకు యాభై ఏండ్ల అనుబంధం
- మాజీ ఉప రాష్ట్రపతి, మాజీ గవర్నర్‌ల ప్రశంసలుపొందిన కళాకారుడు
- ఆయన మరణ వార్తతో ఖిన్నులైన అభిమానులు రైతులు,ఆత్మీయులు...కన్నీరుమున్నీరైన జనం
- 19న ఆయన సంస్మరణ కార్యక్రమం
- స్థలం: హైదరాబాద్ శేరిలింగంపల్లి సురభి కాలనీలో
- సురభి కళాకారునిపై నవభూమి ప్రత్యేక కథనం








**(మోదుగు ఆదమ్/ నవభూమి /జూలూరుపాడు)**– మనిషి పొద్దంతా వివిధ వ్యాపకాలతో కష్టపడి పనిచేసి ఆనక మానసిక సాంత్వన కోరుకుంటాడు.అందుకు కళలు సాహిత్యం ఎంతగానో తోడ్పడ్డాయి.తద్వారా మానసిక ఆనందం పొంది ఆరోగ్యాన్ని పెంచుకుంటాడు.

పూర్వ కాలంలో తోలు బొమ్మలాటలు,భాగవతం,

హరికథ,బుర్ర కథలు కాలక్షేపంగా ఉండేవి.ఆ తర్వాత కాలంలో నాటక సమాజాలు ఏర్పడ్డాయి. సురభి నాటక సమాజం ప్రదర్శనలు ప్రసిద్ధి గాంచి తెలుగు నాట గొప్ప పేరు తెచ్చుకున్నాయి. 70 వ దశకంలో జూలురుపాడు లో సైతం సురభి వారు అడుగిడారు.కొన్ని సంవత్సరాలు పాటు ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను కళా పోషకులు గా మార్చారు.

ఆ నాటక సమాజంలో ఒక వ్యక్తి చూడడానికి సాదాసీదాగా కనిపిస్తారు.అతనే స్టేజి ఏర్పాటులో,

జెనరేటర్ ద్వారా విద్యుత్ పనులు,నటీ నటులకు మేకప్ కూడా తనే చేస్తుండే వారు.సన్నివేశాన్ని బట్టి దృశ్య తెరలు మార్చటం.హావభావాలను బట్టి తెర పై రంగులు మార్చటం,నటీనటులకు ప్రాంప్టింగ్ ఇవ్వటం ఇలా తెర వెనుక పనులు ఒంటి చేత్తో నడిపిస్తూ బిజీగా ఉండేవారు.అవసరమైన సందర్భంలో ప్రత్యేక పాత్రల ద్వారా తెర ముందు సైతం నటించే వారు.మాయల ఫకీర్,రాక్షసుడు,

హిడింబి,తాటకి,విశ్వ మిత్రుడు,బోయవాడు,

కాటికాపరి, విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. శుక్లాంభరధర విష్ణుం గీతంతో తెర లేస్తుంది.నాటకం అయిపోయింది అనే ప్రకటన వరకు అన్నిట ఆయన ఉండేవారు. ఆయనే సురభి కళాకారుడు సింధూరి సుబ్బారావు(79).

ఆయన సతీమణి రూపాదేవి కళాకారిణి,

ముఖ్యంగా నారద పాత్రాలకు ప్రత్యేకం.ఇద్దరు చూడ ముచ్చటైన జంట.ఇంట్లో సైతం వారి సంభాషణ నాటకంలో డైలాగ్ ల మాదిరి ఉండేది.వారికి ముగ్గురు అమ్మాయిలు సైరాబాను (ప్రముఖ సినీ నటి పేరు),కాత్యాయని,రజిత.ఇది నాణేనికి ఒక వైపు.ఆ తర్వాత కాలంలో 80వ దశకంలో చలన చిత్రాలు గ్రామ స్థాయిలోకి టూరింగ్ టాకీస్ పేరుతో జూలూరుపాడు సైతం వచ్చాయి. సినిమాల పై మోజు తో నాటక సమాజాలకు ఆదరణ తగ్గింది.

సురభి వారు నటీ నటులు వారి వారి ప్రాంతాలకు వెళ్ళి పోయారు.

సుబ్బారావు కుటుంబం జూలూరుపాడు లో స్థిర పడింది. ఆయన జీవితంలో






రెండో అంకం ప్రారంభించారు. అప్పుడే మోటబావుల వ్యవసాయం లో సాంకేతిక యంత్రాలతో నీళ్ళు తోడుటకు కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్ల రాక ప్రారంభమైంది.సురభి లో ఎలక్ట్రీషియన్‌గా అనుభవం ఉంది.తనకు తెలిసిన విద్య కావటంతో మెకానిక్ అవతారం ఎత్తిన సురభి సుబ్బారావు కాస్తా ఇంజన్ సుబ్బారావు గా మారి ఈ ప్రాంత రైతులు, ప్రజానీకంలో తలలో నాలుకలా మారిపోయారు.సురభి నాటకానికి టికెట్ ల కోసం క్యూ కట్టినట్లు ఆయిల్ ఇంజన్లతో కూడిన ఎడ్ల బండ్లు ఆయన ఇంటిముందు బారులు తీరేవి.మండలంలో అన్ని ప్రాంతాల నుంచి రైతులు వచ్చేవారు.ఎండ కాలంలో వర్షం లాగా ఆయన లో ఉన్న కళా తృష్ణను తీర్చుకోవటానికి ఆనాటి గ్రామీణ వైద్యులు డాక్టర్ ధన్వంతరి తో కలసి ఆయన దర్శకత్వంలో ఆనాటి యువకులతో అపుడప్పుడు స్త్రీ పాత్ర దారులను ఇతర ప్రాంతాల నుంచి రప్పించి సాంఘిక నాటికలు ఆడించే వారు.అలా ప్రజలతో సన్నిహిత సంబందాలు కలిగి ఉండే వారు.తన సతీమణి స్వతహా గా కళా కారిణి,దైవ చింతనతో స్థానిక సాయిబాబా మందిరంలో ప్రతి రోజూ హారతి కార్యక్రమంలో ఆమె భక్తి గీతాలు ఆలపించే వారు.చాలా కాలం సేవలు చేస్తూ భక్తి కార్య క్రమాలలో పాల్గొంటూ స్నేహ పూర్వకంగా ఉండేవారు.ప్రభుత్వం వారు సురభి నాటక సమాజం వారి స్థితి గతులు తెలుసుకొని రాజధానిలో శేరిలింగంపల్లి లో సురభి కాలనీ ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు ఇవ్వటంతో ఆయన కుటుంబం హైదరాబాద్ కు తరలి వెళ్లారు.తిరిగి సురభి నాటకలు వేస్తూ జీవన యానం పునః ప్రారంభించారు.రవీంద్ర భారతి,ఉప రాష్ట్రపతి భవన్ ఢిల్లీ లో ప్రదర్శనలు ఇచ్చారు. వాటికి మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,మాజీ గవర్నర్ నరసింహన్ చేతులు మీదుగా అవార్డ్ లు ప్రశంసలు అందుకున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ లోని కాట్రేవుకోన లో జన్మించిన ఆయన వయా జూలురుపాడు మీదుగా హైదరాబాద్ లో ఆయన జీవనయానం ముగిసింది. చివరగా ఏప్రిల్ 27వ తేదీన నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆయన ఈ నెల 9వ తేదీన మరణించారు.

సమాచారం తెలుసుకున్న స్నేహితులు,ఆత్మీయులు సామాజిక మాధ్యమాల్లో తమ అనుబంధాన్ని పంచుకున్నారు. వీలైన వారు కుటుంబ సభ్యుల ను పరామర్శంచడానికి వెళుతున్నారు.వారు జూలురుపాడు తో తమ సంబంధాలు కొనసాగిస్తున్నారు.ఆహ్వానించిన ప్రతి కార్య క్రమానికి హాజరు కావటానికి ప్రయత్నించే వారు. ఈ ప్రాంతాన్ని ఇష్టమైనది గా చెపుతుంటారు.

వారి కుమార్తె సైరా బాను నవ భూమి ప్రతినిధి తో మాట్లాడుతూ జూలురుపాడులో పుట్టి పెరిగిన మాకు మండల ప్రజలంతా మాకు ఆత్మీయ బంధువులు స్నేహితులు. ఈ నెల 19 వ తేదీ సోమవారం సింధూరి సుబ్బారావు సంస్మరణ కార్య క్రమం హైదరాబాద్ లో శేరిలింగంపల్లి సురభి కాలనీలో జరుతుందని తెలిపారు.

కళాకారుని గా ఈ ప్రాంతానికి పరిచయమై ఎందరో కళాభిమానులను వ్యవసాయంలో పంటకు నీళ్ళిచ్చే మోటార్ మెకానిక్ గా రైతు నేస్తం గా పేరు సంపాదించుకున్న సింధూరి సుబ్బారావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నవభూమి కళా నమస్సుమాంజలులు అర్పిస్తోంది.

# అభివృద్ధికి శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**కొత్తగూడెం రూరల్ మే 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ఆయన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా భట్టి విక్రమార్క హెలికాప్టర్లో హైదరాబాద్ నుండి 11:40కి కొత్తగూడెం కలెక్టరేట్ కు చేరుకున్నారు. పాల్వంచ మండలంలో, పాండురంగాపురం, శ్రీనివాస్ నగర్ కాలనీ నూతనంగా నిర్మించనున్న 33/11 కే. వి ల మూడు విద్యుత్ ఉప కేంద్రాలకు, కొత్తగూడెం లో నూతనంగా నిర్మించనున్న సూపరిటెంటింగ్, డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం, జిల్లా స్టోర్ కార్యాలయం, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తుల కేంద్రాలకు (18.17 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ) కలెక్టరేట్లో శంకుస్థాపన శనివారం చేశారు. కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ తనిఖీ చేసి నిర్వాహకులతో మాట్లాడారు. ఇక్కడి నుండి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కలెక్టరేట్ నుండి పాల్వంచ మండలం కిన్నెరసాని నది పై రాజాపురం –ఉలవనూరు రోడ్ లో



ఉన్న యానంబైలు వంతెనను ప్రారంభించారు. సోములగూడెం లో హై లెవెల్ వంతెనకు శంకుస్థాపన చేశారు. సోములగూడెం నుండి బయలుదేరి కేటీపీఎస్ గెస్ట్ హౌస్ లో భోజనం అనంతరం కలెక్టరేట్ నుండి హెలికాప్టర్లో హైదరాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఎన్



పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరాం, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



**గార్ల, నవభూమి, మే 17:** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూ డెమోక్రసి పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన పేదలు గార్ల లో ప్రదర్శన,తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి న్యూ డెమోక్రసి మహబూబాబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణలు మాట్లాడుతూ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇండ్ల కేటాయింపులో అధికార పార్టీ నాయకుల జోక్యం నివారించాలని, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత పథకంగా మార్చడం సరైన విధానం కాదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఏలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన పేదలందరికీ అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సక్రు, వీరభద్రం, మల్లేష్, మాన్య, రాందాస్, బాబు, భావసింగ్, జానీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్, ఎంపిడిఓ లకు అందించారు

## సూరారంలో విద్యుదాఘాతానికి గురై ఐదు పశువుల మృతి



**జూలురుపాడు, మే 17 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని సురారం గ్రామంలో శనివారం విద్యుత్ ఘాతానికి గురై ఐదు పశువులు మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. వ్యవసాయ సీజన్ మొదలు కానున్న తరుణంలో వేలాది రూపాయల విలువైన పశువుల మృతి రైతులకు సమ్మెట పోటులా మారింది. ఉదయమే మేత కోసం పొలాలకు బయటకు వెళ్లి పశువులు కొద్ది వ్యవధిలోనే గ్రామంలోని కొర్రా మోతిలాల్ అనే రైతు పొలంలో మృత్యువాత పడిన సమాచారం అందుకున్న రైతులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. విద్యుత్ స్థంభం విరిగి పడిపోయి విద్యుత్ ఘాతం తో మరణించినట్లు కనిపిస్తున్న ఆ దృశ్యాన్ని చూసిన రైతులు కన్నీరు మున్నిరైయ్యారు. రెండు దుక్కిటేద్దులు మూడు పాడి పశువులు మృతి చెందాయి. మృత్యువాత పడిన పశువులు ఐదుగురు రైతులు తేజావత్ సూర్య, ఉడతల వెంకన్న, భానోత్ వెంకటేశ్వర్లు, మందెరికల నాగేశ్వరరావు, జూలూరి లక్ష్మి లకు చెందినవిగా గుర్తించారు. విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్, సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై విచారణ చేపట్టారు

### ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా

# వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు ఏర్పాటు
- నిర్ణీత గడువులోగా వీధి వ్యాపారుల ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మంనగరం, నవభూమి, మే 17:** మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్డ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని, వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు





# రాజీవ్ యువ వికాసంలో సిబిల్ స్కోర్ నిబంధనను తీసివేయాలి

**గార్ల, నవభూమి,మే 17:** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. శనివారం గార్ల మండల ఎంపీడీఓ కు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక విధాలుగా మానసిక క్షోభకు గురవుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు నాలుగు లక్షలలో సబ్సిడీపై రుణం అందించాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం వల్ల 80 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి ప్రకటించడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సివిల్ స్కోర్ ప్రతిపాదికన రుణాలు ఇవ్వాలని ప్రకటించడం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సిబిల్ స్కోర్ లేదని ప్రకటించడం ప్రభుత్వ ద్వంద విధానాలకు అద్దం పడుతుందన్నారు. రాజీవ్ యువ వికాస పథకంలో అవినీతి అక్రమాలకు రాజకీయ జోక్యానికి తావు లేకుండా పారదర్శకతతో వ్యవహరిస్తూ అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా పుల్సింగ్, రునువాల్ రాజేష్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతో బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా చర్యలు తీసుకోవాలి

## రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

## సమీక్ష సమావేశంలో చైర్మన్ బలరామ్



**కొత్తగూడెం మే 17 నవభూమి ప్రతినిధి:** వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి,బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు,డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి శ్రీ మనోహర్, జి.ఎం మార్కెటింగ్ ఎన్. వి రాజశేఖర్ రావు పాల్గొన్నారు

# కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా

## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**కొత్తగూడెం మే 17 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ తర్వాత.. రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్ కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతున్నారన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.

# సింగరేణి విజిలెన్స్ పెండింగ్‌లో ఉన్న మారు పేర్ల సమస్యలను పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** సింగరేణి విజిలెన్స్ పెండింగ్ లో ఉన్న మారు పేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థలను ఏఐఎఫ్ టియూ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి జి అంజయ్య, కార్యదర్శి ఎం పోచమల్లు డిమాండ్ చేశారు. శనివారం శ్రీరంపూర్ ఏరియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థల్లో గత కొన్ని దశాబ్దాల నుండి మారుపేర్ల మీద పని చేస్తున్న వేలాది మందికి తమ పేర్లను మార్చుకునే అవకాశం కల్పించడంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఎన్నోసార్లు మారు పేర్ల సమస్యను యజమాన్యం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ దాటవేసే ధోరణి అవలంబిస్తూ ఎప్పటికప్పుడు విషయాలను పక్కదారి పట్టిస్తుందని అన్నారు. తండ్రి ఉద్యోగాలు రాక ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించక కుటుంబాల పోషణ గడవక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం మారు పేర్లల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పరిష్కరించలేకపోయింది ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పరిష్కరించలేకపోయిందని అన్నారు.

# బంగారం స్వచ్ఛత తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించిన సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్



**కొత్తగూడెం మే 17 నవభూమి ప్రతినిధి:** బంగారు నగలలో స్వచ్ఛత ఉందా లేదా అని తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని సీనియర్ న్యాయవాది, ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ జీవీకే మనోహర్ ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని పెద్దబజార్ లో చిట్టిమళ్ళ బ్రహ్మాచారి, యశోద శ్రీనివాస ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. బంగారపు వస్తువులు తయారు చేయించుకున్న, రెడీమేడి వస్తువులను కొనుగోలు చేసిన, ఆ నగలలో స్వచ్ఛత ఉందా లేదా అని తెలుసుకునేందుకు వీలుగా ఒక ప్రైవేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బంగారపు వస్తువులలో హాల్ మార్క్ ఉందా లేదా అనగా 91.6 శాతం బంగారం కొనుగోలు చేసామా! లేదా అని ఈ తనిఖీ కేంద్రంలో తెలుసుకునే అవకాశం ఉంది. సామాన్య మధ్యతరగతి, ప్రజలు ఎవరైనా పెళ్లిళ్లు పేరంటాల సందర్భంగా బంగారం కొనుగోలు చేసినట్లయితే ఆ బంగారంలో నాణ్యత ఎంత అనేది తెలుసుకునే అవకాశం ఉంటుందని సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్ పేర్కొన్నారు. ప్రజలు కొనుగోలు చేసే బంగారంలో వ్యాపారస్తులు చెప్పిన విధంగా నాణ్యత ఉందా లేదా అనేది కూడా తెలుసుకోవచ్చు అన్నారు.

# పత్తి కాటాలో మోసం 26 మంది అరెస్ట్



**కొత్తగూడెం మే 17నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో పరిధిలో పత్తి కాటాలో మోసం చేసిన కేసులో 26 మందిని శనివారం అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సుజాతనగర్ లోని ప్రైవేటు వే బ్రిడ్జి లో పనిచేస్తున్న ఇద్దరు ఆపరేటర్లు, వారికి దళారీగా వ్యవహరిస్తున్న మార్కెట్ యార్డ్ గుమస్తా భూక్యా అర్జున్ ముగ్గురు వ్యక్తులు కలిసి పత్తి కొనుగోలు చేస్తున్న ఇద్దరు ప్రైవేట్ ట్రేడర్స్ ను మోసం చేశారని డిఎస్పీ తెలిపారు. తక్కువగా తెచ్చిన పత్తిని సుమారు 268.95 క్వింటాళ్లు ఎక్కువగా చూపించి ప్రైవేటు ట్రేడర్స్ నుండి రూ.16 లక్షల 58 వేల 947 రూపాయల మోసానికి పాల్పడ్డారని డిఎస్పి తెలిపారు. ఫిర్యాదు మేరకు తప్పుడు దీనితో సంబంధం ఉన్న 26 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 13.18 లక్షల రూపాయలు, 18 ఆటోలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వివరించారు

# కోటి రూపాయల ప్రమాద భీమా అందజేత

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణానికి చెందిన కమిషెట్టి కిరణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. మృతుడు కాసిపేట 2 గని కి చెందిన సింగరేణి ఉద్యోగి.ఎలాంటి భీమా ప్రీమియం చెల్లించకుండా కేవలం సింగరేణి ఎస్ బిఐ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఎస్ బిఐ సాలరీ అకౌంట్ లొ మెయింటైన్ చేసినందుకు కోటి రూపాయల భీమా మంజూరు చేయడం జరిగింది. ఇట్టి చెక్ ను నామిని మృతుని భార్య కొమిశెట్టి కోమల కు వారి కుటుంబ సభ్యులకు శనివారం పట్టణ ఎస్ బీఐ బ్రాంచ్ ఆవరణలో మంచిర్యాల ఎస్ బిఐ రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్త,ఆర్బిఓ సివిఈ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి అందజేశారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ గుగులోత్ గోపాల్, బ్యాంక్ స్టాఫ్ ప్రశాంత్,రామ కార్తిక్, వెంకటేశ్. రాజేంద్ర ప్రసాద్ ,చందు, రమాదేవి పాల్గొన్నారు

# ఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించండి

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కామేపల్లి,నవభూమి, మే 17 :** కామేపల్లి మండలంలోని 6 క్లస్టర్లలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంను మండల వ్యవసాయ అధి కారి బి.తారాదేవి శనివారం పరిశీలించా రు.కామేపల్లి,పొన్నెకల్లు, ముచ్చర్ల ,మద్దు లపల్లి ,కొత్త లింగాల,కొమ్మినేపల్లి లోని రై తు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధి కారులు ఆన్లైన్లో నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను పరిశీలించారు.జాస్తిప ల్లి ,మద్దులపల్లి,ఊటుకూరు రైతులు డే టా ఆన్లైన్ నమోదు కొరకు వస్తున్నందు న,ఆయా రెవెన్యూ గ్రామాల రైతులు గ మనించి వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు ప్రక్రియను చేయించుకో వా లని కోరారు.వ్యవసాయ విస్తరణ అధికా రులు ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవం తంగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ వలన ఉపయోగా లు రైతులకు ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధిపొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు. ఈనెల 5 నుంచి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూ భారతి పోర్టల్ లో భూమి ఉ న్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదా ర్ పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ ) కొర కు నమోదు చేసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికా స్ యోజన, భారత ఆహార భద్రత మిష న్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్ప నిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసా య విస్తరణ అధికారులు బి.శ్రీ కన్య, పి . వేదిత, జి.ఉష,బి.జగదీశ్వర్, జి.దీపక్ రెడ్డి, ఏ.రవికుమార్,రైతులు కాకర్ల వెంక టేశ్వర్లు, వెంకట నాగలింగం, అనంత రాములు,నల్లబోలు వెంకట్ రెడ్డి, అజ్మీరా బన్సీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం



**ఇబ్రహీంపట్నం, మే 17 (నవభూమి ప్రతినిధి):** రైతుల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తాయని డీసీసీబీ చైర్మన్, తుర్కయంజాల్ సహకార సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని ది తుర్కయంజాల్ సహకార సంఘం సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో నూతన సభ్యులుగా 11 మంది రైతులను చేర్చుకున్నారు. అనంతరం సంఘం చైర్మన్ సత్తయ్య మాట్లాడుతూ సకాలంలో అప్పులు చెల్లించిన సభ్యులకు, ఖాతాదారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఇప్పటి వరకు తీసుకున్న అన్ని రకాల రుణాలను, కిస్తులను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. 9 మంది రైతులకు రూ. 1.25 కోట్ల అప్పులు మంజూరు చేసినట్లు తెలిపారు. సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు లెక్కలు ఆమోదించినట్లు వివరించారు. అదే విధంగా ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెల జామ ఖర్చులు, సంఘ సభ్యుల ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆమోదించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు కొత్త రాంరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, కుతాడి నర్సింగ్ రావు, వంగేటి లక్ష్మారెడ్డి, కోండ్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణరెడ్డి, సామ సత్య నారాయణ రెడ్డి, కార్యదర్శి వై రాందాస్ తదితరులు పాల్గొన్నారు